'ఇన్‌చార్జీ'లతో అవస్థలు

- మూడు నెలలుగా ఖాళీగా ఉన్న ఎంపీడీవో పోస్టు
- ఇన్‌చార్జి ఎంఈవో ఉన్నా లేనట్లే!
- పీఆర్ ఏఈగా బాలానగర్ ఏఈకి అదనపు బాధ్యతలు
- ఉన్నత చదువులకు వెళ్లిన మండల వైద్యాధికారి
- ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

నవాబ్‌పేట, మార్చి 20 : మండలంలోని ముఖ్యమైన శాఖలకు సంబంధించిన అధికారులు అందుబాటులో లేక ఇన్‌చార్జిల పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నవాబ్‌పేట మండలం 54 గ్రామపంచాయతీలతో ఉమ్మడి జిల్లాలోనే అతి పెద్ద మండలంగా ఉన్నది. ఇక్కడ ముఖ్యమైన శాఖల అధికారులు వివిధ కారణాలతో వెళ్లగా వారి స్థానంలో కొత్తవారిని నియమించలేదు. సంబంధిత శాఖల్లో కిందిస్థాయిలో ఉన్న వారినే ఇన్‌చార్జిలుగా నియమించడంతో వారు అటు సొంత పోస్టుకు, ఇటు అదనంగా ఇచ్చిన పోస్టుకు న్యాయం చేయలేకపోతున్నారు. ఈక్రమంలో మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ పనులు పూర్తి చేసుకోలేక నానా అవస్థలు పడాల్సి వస్తున్నది. మండల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించాల్సిన ఎంపీడీవో పోస్టు ఖాళీ అయ్యి మూడు నెలలు కావొస్తున్న

నవాబ్‌పేట మండల పరిషత్ కార్యాలయం

ది. ఇక్కడ ఎంపీడీవోగా చేసిన శ్రీలత బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లగా ఆమె స్థానంలో కొత్తవారిని నియమించలేదు. మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో పాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వాపోతున్నారు. అదేవిధంగా రాజానాయక్ కొన్నేండ్లుగా ఇన్‌చార్జి ఎంఈవోగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ యన హన్వాడలో జీహెచ్ఎంగా పని చేస్తూ మండలానికి చుట్టపు చూపుగా మారారని, పాఠశాలల పర్యవేక్షణ గాలికొదిలేశారనే విమర్శలు ఉన్నాయి. మండలంలో చేపట్టే అభివృద్ధి పనులను పర్యవేక్షించి, వాటికి త్వరితగతిన బిల్లులను చెల్లించాల్సిన పంచాయతీరాజ్ ఏఈ పోస్టును కూడా బాలానగర్ అధికారికి ఇన్‌చార్జి బాధ్యతలిచ్చారు. ఆయన మండలానికి వచ్చి పనులు పర్యవేక్షించిన సందర్భాలు చాలా తక్కువ ఉన్నాయని, దీంతో భవన నిర్మాణాల్లో నాణ్యత లోపించే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు. మండల వైద్యాధికారిగా గతంలో ఇక్కడ పనిచేసిన డా.విజయలక్ష్మి ఉన్నత చదువుల కోసం వెళ్లగా ఇద్దరికి గానూ ప్రస్తుతం ఒక్కరే విధులు నిర్వర్తిస్తున్నారు. మండలంలో ముఖ్యమైన పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయడంపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి ఖాళీ స్థానాల్లో పూర్తిస్థాయి అధికారులను నియమించాలని మండలవాసులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ


నీలకంఠారెడ్డిని పరామర్శిస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నవాబ్‌పేట, మార్చి 20 : మండలంలోని యన్మన్‌గండ్లకు చెందిన నీలకంఠారెడ్డి కుటుంబాన్ని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. నీలకంఠారెడ్డి సతీమణి కొద్ది రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎంపీ యన్మన్‌గండ్లకు వెళ్లి పరామర్శించారు. ఎంపీ వెంట రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు రాంప్రసాద్, ఉమాపతిరెడ్డి, ప్రతాప్, కృష్ణారెడ్డి, మక్సూద్ నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఎంబీసీ కళాశాలలో ఎమ్మెల్యే తనిఖీలు

పాలమూరు : కళాశాల వివరాలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే యెన్నం

పాలమూరు, మార్చి 20 : జిల్లా కేంద్రంలోని ఎంబీసీ కళాశాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిమోతీ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అంజ్రూ ఎలియాస్, ఎం బీసీ స్కూల్ హెచ్ఎం జగదీశ్వర్‌రెడ్డి ఉన్నారు.

డీకే అరుణ తీరు హాస్యాస్పదం

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 20 : మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ తీరు హాస్యాస్పదంగా మారిందని, సొంత పార్టీ నాయకులపై ఆమెకు నమ్మకం లేక మద్దతు కోసం కాంగ్రెస్ కార్యకర్తలకు ఫోన్లు చేయడం సిగ్గుచేటని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్యే మా ట్లాడుతూ వంశీచంద్‌రెడ్డికి ఢిల్లీలో మంచి సంబంధాలున్నాయని, పెద్ద మొత్తంలో నిధు లు తీసుకొచ్చి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, పుర చైర్మన్ ఆనంద్‌గౌ డ్, నాయకులు పాల్గొన్నారు.

మాచారంలో చలివేంద్రం ప్రారంభం

జడ్చర్ల, మార్చి 20 : మండలంలోని మాచారంలో మాజీ ఉపసర్పంచ్ రవి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. వేసవి నేపథ్యంలో పోలేపల్లికి వెళ్లే రోడ్డులో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా మండలంలోని పెద్ద ఆదిరాలలో ఇమ్మడి మల్లేష్ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజలు చేసి ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రణీల్, రఘుపతిరెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, మార్చి 20 : మహబూబ్‌నగర్, పేట జిల్లాల కు చెందిన ఎస్సీ అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో రెండు నెలల డీఎస్సీ కోచింగ్‌కు దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపా రు. డీఎస్సీ 2004 దరఖాస్తు చేసుకున్న వారు, డైట్/డీఈడీ రెం డింటిలో ఉతీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. అదేవిధంగా టెట్‌లో ఉతీర్ణులై ఉండాలని, అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3లక్షలకు మించరాద ని తెలిపారు. అభ్యర్థులు ఈనెల 26వ తేదీలోగా HTTP://TSSTUDYCIRCLE.CO.IN వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మెస్ టెండర్‌కు..

పాలమూరు, మార్చి 20 : మెస్ టెండర్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ డీడీ యాదయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 5 నెలల ఫౌండేషన్ కోర్సులో శిక్షణ పొందుతున్న 100 మంది విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, స్నాక్స్ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్న వారు కలెక్టరేట్ రూమ్ నం 105లో సంప్రదించాలని తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Amisthapur Village కి చెందిన Mohammed Saddam S/o Mohammed Maqbool, aged 28 years, Occ: Pvt. Employee, R/o H.No.1-123, Amisthapur Village, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **- Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింద అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు : Residential house plot No.77 an extent 120 Sq.yards, (100.33 Sq.Meter) in Sy.No.3/B,10/A situated within the limits of Akash City-II, Amisthapur Village of Bhoothpur Mandal, Mahabubnagar Dist.,
హద్దులు : East : 25 Ft. Road, **West:** Plot No.76, **North:** Land of Others, **South:** Plot No.78.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Abeera Begum D/o Mohammed Rafi, age 33 years, Occ: Business, R/o H.NO.1-6-50, Ashok Nagar, Narayanpet town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop.Holders,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇబ్బీ ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీసులో గాని లేదా మా క్లయింట్ ఆఫీసులో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing No.10 & 11, admeasuring 266 Sq.Yrds., out of Sy.No.228 situated at Block B, Vallampalli Village, Utkoor Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot No. 18 & 19, **West:** 25 Ft. wide Road, **North:** Plot No.12, **South:** Plot No.9.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Badepally Village కి చెందిన Sunkasari Yerra Narsimulu S/o Chennaiah, aged 46 years, Occ: Agriculture, R/o H.No. 5-81, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **- Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింద అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు : Residential house plot No.28 an extent 275.55 Sq.yards, (230.35 Sq.Meter) in Sy.No.1/1, situated within the limits of Badepally Village of Jadcherla Mandal, Mahabubnagar Dist., **హద్దులు : East :** Plot No.27, **West:** 30Ft. Road, **North:** Plot No.29, **South:** 30 Ft. Road.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

ఓటర్లకు అవగాహన కల్పించాలి

నారాయణపేట, మార్చి 20 : ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని జెడ్పీ డిప్యూటీ సీఈవో జ్యోతి, అడిషనల్ పీడీ అంజయ్య సూచించారు. బుధవారం పేట మండల మహిళా సమాఖ్య భవనంలో సభ్యులకు స్వీప్ కార్యక్రమంపై అవగహన కల్పించారు. 18 ఏండ్ల వయసు నిండిన వారిని కొత్త ఓటరుగా నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు పాల్గొన్నారు.

సారా, బెల్లం పానకం పట్టివేత

జడ్చర్ల టౌన్, మార్చి 20 : మండలంలోని మాచారం శివారులో ఉన్న పెద్దాయికుంట తండా వ్యవసాయ పొలాల్లో జడ్చర్ల పోలీసులు బుధవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించి 14 లీటర్ల సారా, 52 లీటర్లు బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపడుతున్నట్లు సమాచారం.

నేడు జడ్చర్ల డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

జడ్చర్ల టౌన్, మార్చి 20 : జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ, ఐక్యూఏసీ ఆధ్వర్యంలో గురువారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అప్పియ చిన్నమ్మ తెలిపారు. ఎల్‌అండ్‌టీ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగాల భర్తీ కోసం 2020-23 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన వారితోపాటు ఫైనలియర్ చదువుతున్న వారు ధ్రువీకరణ పత్రాలతో జాబేమేళాకు కళాశాలలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని ఆమె సూచించారు.

విద్యార్థుల సంఖ్యను పెంచాలి

పాలమూరు, మార్చి 20 : జిల్లా కేంద్రంలోని ఆర్‌వీఎం సమావేశ హాల్‌లో సీఆర్పీలతో డీఈవో రవీందర్ బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, ప్లానింగ్ కోఆర్డినేటర్ గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

భూత్పూర్, మార్చి 20 : మండలంలోని పాతమొల్గరలో మనస్తాపంతో బోయ రాజు(36)మంగళవారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకొని మృతి చెందాడు. బుధవారం ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు బోయ రాజు ఆర్థిక ఇబ్బందులతో తన భార్యతో గొడవ పడాడు. దీంతో తండ్రి మందలించడంతో మనస్తాపానికి గురై ఉరేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు MD. Amer S/o MA Gulam Rasool, age 28 years, Occ: Business, R/o H.No.20-5/7, Beside Police Station, Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Smt. Fouziya Begum W/o MD. Rafeeq, age 33 years, Occ: Housewife, R/o H.No.20-57/A, Beside Police Station, Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇబ్బీ ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీసులో గాని లేదా మా క్లయింట్ ఆఫీసులో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing No.116 admeasuring 144 Sq.Yrds., out of Sy.No.1736, situated at Kosgi Village Shivara of Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under; **East:** 20 Ft. wide Road, **West:** 10Ft. Seri, **North:** Plot No.115, **South:** Plot No.117.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

నమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mantha Rakesh Kumar S/o Mantha Ganesh Kumar, age 27 years, Occ: Business, R/o H.No.11-89, Mominpet, Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., **Applicant / Borrower,** Smt. M. Vasantha S/o M. Ganesh Kumar, age 50 years, Occ: Housewife, R/o H.No.11-89, Mominpet, Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇబ్బీ ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీసులో గాని లేదా మా క్లయింట్ ఆఫీసులో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing No.14 admeasuring 150 Sq.Yrds., out of Sy.No.14, situated at Kodur Village Shivara of Mahabubnagar Mandal, Mahabubnagar Dist., which is bounded as under; **East:** 30Ft. wide Road, **West:** Plot No.15, **North:** Plot No.10, **South:** 20Ft. wide Road.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, మార్చి 20 : శాసనమండలి ఉప ఎన్నిక ప్రశాంత వాతావారణంలో జరిగేందుకు రాజకీయ పార్టీల నేతలు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ రవినాయక్ కోరారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. ఈనెల 28న ఉప ఎన్నికకు పోలింగ్ జరుగుతుందని, అందుకోసం 10 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మహబూబ్‌నగర్, కొడంగల్, పేటలో ఎంపీడీవో కార్యాలయాల్లో, వనపర్తిలో ఆర్‌డీవో ఆఫీస్‌లో, జోగుళాంబ గద్వాల జిల్లాలో జెడ్పీ సమావేశ మందిరంలో, కొల్లాపూర్‌లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నాగర్‌కర్నూల్‌లో ప్రభుత్వ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, అచ్చంపేటలో ప్రభుత్వ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, కల్వకుర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, షాద్‌నగర్‌లో ఎంపీడీవో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన 12 ఫొటో గుర్తింపు కార్డుల లో ఏదో ఒక గుర్తింపు కార్డు వెంట తీసుకుని పోలింగ్ కేంద్రాలకు రావాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్‌కు ఏజెంట్ల నియామకానికి సంబంధించిన జాబితాను పోలింగ్‌కు 72 గంటల ముందు అందజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి, ఏజెంట్ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి ఏజెంట్ వినోద్‌కుమార్, అభ్యర్థి తరపున రవీందర్‌రెడ్డి, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లారీ పట్టివేతపై పలు అనుమానాలు

రాజాపూర్, మార్చి 20 : వనపర్తి నుంచి హైదరాబాద్ వైపు పాత ఇనుప సామాను లోడుతో వెళ్తున్న లారీని మంగళవారం రాత్రి స్టేట్ ట్యాక్స్ అధికారి సురేశ్ రాయికల్ టోల్‌ప్లాజా వద్ద స్వాధీనం చేసుకొని రాజాపూర్ పీఎస్‌లో అప్పజెప్పినట్లు ఎస్సై రవి బుధవారం తెలిపారు. లారీ పట్టుకున్న విషయంపై స్టేట్ ట్యాక్స్ అధికారిని ఫోన్‌లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. పట్టుకున్న లారీలో ఏమున్నాయోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొనుగోలు కేంద్రాలకు ప్రతిపాదనలు సిద్ధం

పౌరసరఫరాల శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట, మార్చి 20 : పౌరసరఫరాల అధికారులతో కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ శ్రీహర్ష బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈసారి వానకాలంలో వరి సాగు అంచనా, దిగుబడులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలోని 33 పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉన్నాయా? లేదా? అని తెలుసుకున్నారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, సివిల్‌సప్లై డీఎం దేవదాస్, డీఎస్‌వో సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలపై దాడులు

ఊట్కూర్, మార్చి 20 : అనుమతులు లేకుండా మద్యం విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం మండలంలోని పులిమామిడిలో అక్రమంగా నిర్వహిస్తున్న రెండు బెల్టు దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 51 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

చిన్న ఆదిరాలలో జడ్చర్ల ఎమ్మెల్యే పర్యటన

చిన్నఆదిరాలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

జడ్చర్ల, మార్చి 20 : మండలంలోని చిన్న ఆదిరాలలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వీధుల్లో కాలినడకన తిరుగుతూ ప్రజలతో ముచ్చటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. అంతర్గత రోడ్లకు సీసీ వేయాలని, డ్రైనేజీలు నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు.

అభివృద్ధి పనులకు రూ.45కోట్లు మంజూరు

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 20 : పట్టణంలో ఉర్దూ ఘర్, ముస్లిం ఫంక్షన్‌హాల్, కబ్రస్తాన్ ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.45కోట్లు మంజూరు చేసినట్లు యునైటెడ్ ముస్లిం అడ్వైజరీ ఫోరం కన్వీనర్ గులాం గౌస్ వెల్లడించారు. బుధవారం ఆ ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింల అవసరాల కోసం ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి సీఎంతో మాట్లాడి రూ.45కోట్లు మంజూరు చేయించారన్నారు. పట్టణం నడిబొడ్డున ముస్లింల వివాహాలు, శుభకార్యాల కోసం ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి రూ.25కోట్లు మంజూరు చేశారన్నారు. ఉర్దూఘర్ షాదీఖానా 4 అంతస్తుల భవన నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరు చేశారన్నారు. కబ్రస్తాన్ ప్రహరీ నిర్మాణం కోసం రూ.5కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మౌలాలిగుట్టపై ముస్లిం కబ్రస్తాన్ కోసం ఐదెకరాల భూమిని కేటాయించడం హర్షణీయమన్నారు. సమావేశంలో ముస్లిం నాయకులు అవజ్‌బిన్ బహియల్, మీర్‌షోయబ్ అలీ, హాజీస లీం, ఖలీద్‌నవీద్, షేక్ సిరాజుద్దీన్, ఇస్మాయిల్, ఖాజా మైనుద్దీన్ ఉన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

రాజకీయ ప్రతినిధులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

మక్తల్ టౌన్, మార్చి 20 : పార్లమెంట్ ఎలక్షన్స్ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తప్పకుండా ఎన్నికల నియమావళిని పాటించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం తాసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రచారం, సమావేశాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు.

సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు, తాసీల్దార్ సువర్ణరాజ్ పాల్గొన్నారు.

ఏప్రిల్ 25 నుంచి 'ఓపెన్' పరీక్షలు

నారాయణపేట రూరల్, మార్చి 20 : సార్వత్రిక విద్య(ఓపెన్‌స్కూల్) వార్షిక పరీక్షలు ఏప్రిల్ 25 నుంచి ప్రారంభమవుతాయని పేట డీఈవో అబ్దుల్ ఘని బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతికి హాజరయ్యే విద్యార్థులు రూ.500 అపరాధ రుసుం, ఇంటర్‌కు రూ. వెయ్యి తత్కాల్ కింద నేటి సాయంత్రం వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఉంటాయన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

2వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 20 : మున్సిపాలిటీలోని 2వ వార్డు బృందావన్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగ